# దొంగలున్నారు జాగ్రత్త!

అక్షరాలా భారతదేశంలో అదొక కార్యాలయం. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాన్ని మూడు భాగాలు చేశారు. ప్రజ ఎన్నుకున్న ప్రతినిధు లంతా మొదటి భాగంలో కూర్చుని శాసనాలు చేస్తారు. అలా చేసిన శాసనాల్ని సదరు కార్యాలయం వమమ్ముటం— కాదు కాదు—చదువుకున్న మేధావులు ప్రజల సంక్షేమార్థం కార్య రూపానికి తెస్తారు. మూడో భాగం న్యాయస్థానం. అక్కడ న్యాయా న్యాయాలు వాళ్ల కోట్లు తొడుక్కుని వాదించుకుంటారు. ప్రస్తుతాని కా విషయాలన్నీ అప్రస్తుతాలు.

కార్యనిర్వాహక శాఖకు చెందిన ఆ కార్యాలయానికి ప్రజా ప్రతినిధు లంతా ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఒక శాసనాన్ని చట్టంగా చేసి పంపేరు! అది తెలిసిన రామసుబ్బయ్య నిన్నటినుండీ ఆ కార్యాలయంలోనే కూర్చుని ఉన్నాడు.

• • •

రామసుబ్బయ్యది పల్లెటూరు. పేరు వెల్లటూరు! రెండెకరాల మెట్ట మాత్రమే ఉంది. అదీ నది ఒడ్డునఉంది.



ఆకులనడుమ...
ఫోటో: కె. పాండురంగం (మద్రాసు-33)

నదీమతల్లికి కోపం వచ్చి కన్నెర్ర చేస్తే, ఆ ఉరవడిలో అక్కడి పెట్టి, కోత పెడితే, తన పిండు జీవితంలో సగం పోయి ఎకరమ్మైనా మిగులుతుంది. లేదా ఎక్కడో నదిమధ్య తన బ్రతుక్కి జరిగినట్టు మొత్తంగా సాయమై దిబ్బ వేస్తుంది! అలా ఒడ్డుని నమ్ముకుని కూర్చున్న ఎందరి బతుకులో దిబ్బలుగా ఎక్కడో నదిమధ్య లేవటం తాను కళ్ళారా చూశాడు. కానీ, అంత కంటే తనకు చోటు లేదు.

ఆ రెండెకరాల్లోనూ క్రితం సంవత్సరమే లాభసాటి పంట అని గంపెడంత ఆశతో అరటి నాటాడు. తన కున్న మొత్తం, అంటే పెళ్ళాం మెడలో ఎప్పుడో వేయించిన సన్నని బంగారు గొలుసుతో సహా అమ్మి పిలకలు కొని, వాటిని చక్కగా పెంచేడు!

ముదురాకుపచ్చని రంగులో నవనవ లాడుతున్నాయి. మొక్కలు చాలా ఎత్తుగా పెరిగాయి. అంత చక్కగా తనని పెంచినందుకు కృతజ్ఞతగా ప్రతి చెట్టూ ఓ చిన్నారి గెలను చిన్నగా కిందికి దించింది.

సుబ్బరామయ్య — కాదు కాదు— రామసుబ్బయ్య ఆ తోటను పగలూ రాత్రి చూసుకుని మురిసి పోయేవాడు. పగలు పొలం వెళ్ళి చూసుకునే వాడు. రాత్రి ఇంటికి వచ్చి నిద్ర పోతూ కలల్లో చూసుకునే వాడు.

"ఏరోయ్, రామసుబ్బయ్యా, రెండెకరాలు అరటేసి నీ పాపానికి చెక్కు వచ్చేరా! మంచి దిగుబడే అవుతుంది. కనీసం పది వేలన్నా కళ్ళ చూస్తావు పో!" వెంకట్రాముడు తోట వైపు వచ్చినప్పుడల్లా అనేవాడు. రామసుబ్బయ్య ఆ మాటలకు ఎంతో పొంగి పోయేవాడు.

రామసుబ్బయ్య ఇల్లు తను కట్టింది కాదు కానీ, పెంకుటిల్లే. చుట్టూ ప్రహరీ. ప్రహరీలోపల ఇంటి ముందు భాగంలో వరసలు తీర్చిన కొబ్బరిచెట్లు, దక్షిణం వైపు పది సెంట్ల ఖాళీ స్థలమూ, ఆ ఖాళీ స్థలంలో అనేక రకాలయిన కూరగాయల చెట్లూ ఉన్నాయి. రోడ్డు పక్కనే ఉన్న వటంచేత ఆ ఇంటికి అన్ని సౌకర్యాలే అచ్చినట్టు ఉంటుంది.

రామసుబ్బయ్య భార్య మంగమ్మ భర్తకు తగ్గ భార్య. ఉన్న దాంట్లో పొదుపుగా నెట్టుకుని పోవటం ఆమెకు మొదటినుంచీ అలవడిన జీవితం!

ఈ ఏడాదే మొదటి కూతురు పెళ్ళీడు కొచ్చింది. అంటే, అప్పటికే పెద్దమనిషయి నాలుగేళ్ళు అయింది. ఈ ఏడాదన్నా గట్టిగా వివాహం చేయాలనుకున్నాడు రామసుబ్బయ్య! చెప్పు లరిగేట్టు తిరిగితేనే కాని వరుడు దొరకడని చెబుతారు కానీ, తాను మాత్రం చెప్పులు

## బొల్లిముంత నాగేశ్వరరావు

లేకుండా కాళ్ళరిగేట్టు తిరిగాడు. ఇక రామసుబ్బయ్యకు కాళ్ళు లేవా అని ఎవరికైనా సందేహం వస్తే, రామసుబ్బయ్యకు కాళ్ళు లేకేం, పూర్తిగా ఉన్నాయి. కాకుంటే వాటిలో ఉన్న శక్తి కాస్త అరిగి చతికిల పడ్డాడు.

మొదటి కూతురు కాక ఇంకా రామసుబ్బయ్యకు ఇద్దరు కూతుళ్ళున్నారు. ముగ్గురు కూతుళ్ళ తోను సంసారం ముగించి, కొన్నాళ్ళు సన్యాసాశ్రమం సంసారంలోనే తీసుకుని, ఐదేళ్ళ క్రితమే ఆపరేషన్ చేయించుకుని, మరలా ఏ సంసారం గొలుసుల్నీ పిలవమూ, అభివృద్ధి కాని సంసారిగా స్థిరపడి పోయాడు!

రెండో కూతురు పెద్దమనిషై ఒక ఏడాదై, పదో తరగతి చదువుతూంది. మూడో కూతురు ఏడో తరగతి చదువుతూంది.

• • •

అన్నట్టు, మరిచిపోయాం! రామసుబ్బయ్య అరటితోట వేశాడు! అది గెలలు దించింది. ఒక నెల, రెండు నెలలు గడిస్తే రామసుబ్బయ్యకు హీనంగా పదివేలు గిడతాయి.

ఆ రోజు, ఆదివారానికి ముందు శనివారం. రామసుబ్బయ్య మామూలుగా కడుపునిండా అన్నం తిని పడుకోటానికి మంచం దగ్గిరికి చేరాడు. రెండో కూతురు పదో తరగతి పుస్తకాలు, మూడో కూతురు ఏడో తరగతి పుస్తకాలు దీపం దగ్గిర చదువుకుంటున్నారు. బయట మెల్లిగా చినుకులు.

రేడియో ఇప్పటికే ఏడు సార్లు చెప్పింది!

ఆకాశవాణి వాతావరణ వివరాలు: ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం పొడిగా ఉంటుంది. పగలు కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రత హెచ్చుగా ఉంది. చలి గాలుల్లో వేడి ఉండొచ్చు! . . లేదా వేడి గాలి చలిగా వీయొచ్చు. మొత్తం మీద ఒకమోస్తరు నుండి వేడి భారీగా పుట్టే సూచన లున్నాయి.

రామసుబ్బయ్య చుట్ట ముట్టించాడు! గాలి చలిగా ఉంది. చుట్ట వేడిగా ఉంది. ఆకాశవాణి సినిమా పాటలు పాడుతూంది. 'ఏస్కో, నా రాజా ఏస్కో, ఆకేసుకో వక్కేసుకో. . .' జోరుగా వినిపిస్తూంది.

బయట గాలి హోరు హెచ్చింది.

రామసుబ్బయ్యకు మనసులో ఏదో పీకింది కాని, ఇంట్లో రేడియోలో పాడి వాతావరణ ముండటం చేత చిన్న కునుకు పట్టబోయింది. కానీ, పట్ట లేదు. గాలికి దీపం ఆరిపోతుందన్న భయం చేత తలుపులు, కిటికీలు అన్నీ వేసింది పెద్దమ్మాయి.

పెంకుటింటి కప్పు నుండి దుమ్ము, బూజా గాలికి రాలి నెత్తిన పడుతూంది.

"ఇల్లు దులిపి చావండే అని అనేక సార్లన్నాను. అయినా, వెలిస్తేగా మొద్దులకి!" రామసుబ్బయ్య కేక.

"దులుపుతుందిలే, ఈ గాలి ఎక్కువ అయితే ముందా అరటి మొక్కల సంగతి చూడు!" రామసుబ్బయ్య భార్య అంది.

ఈ మాటలతో గుండె బరువెక్కింది రామసుబ్బయ్యకు. 'గాలి ఎక్కువ అయితే ఇంటినే కాదు దులపటం, బతుకుల్నే దులిపి పోతుంది!' మనసు ఆక్రోశించింది.

'ఇంత చిన్న గాలికి అరటిమొక్కలు పడతాయా!' అదే మనసు సర్ది చెప్పింది.

గాలి అలలుఅలలుగా ఎక్కువవుతున్నది.

రామసుబ్బయ్య కళ్ళుమూసుకున్నాడు.

బయట ఫెటేమని చప్పుడు. అంతా తుళ్ళి పడ్డారు. తలుపు తీసి చూశారు. బుడ్డి ఆరిపోయింది. కొబ్బరిచెట్టొకటి విరిగి ఇంటి ముందు పడింది!

• • •

తెల్లవారింది! అందరి బతుకులూ తెల్లారయినట్టు అరటి తోటలన్నీ



విరిగి నేలకు కరుచుకున్నాయి. ఒక్క రాత్రి తుఫాను ఎంత నానా బీభత్సం చేసింది! పచ్చగా ఉన్న లంక భూములన్నీ భయంకరంగా కనిపిస్తున్నాయి. సుడిగో ఎవరో దేవినట్లు రామసుబ్బయ్య చేవి చుట్టూ తిరుగుతూ అవ్యక్తంగా మూలి గాడు! ఆ సమయంలో రామసుబ్బయ్యకు ఎవరి మీదా కోపం రాలేదు, పెళ్ళీడు కొచ్చిన పెద్దమ్మాయి మీద తప్ప!

• • •

ప్రజలంతా ఎన్నుకున్న, తమూ ఓటు వేసిన ప్రజా ప్రతినిధులు నష్ట పడిన రైతులకు సానుభూతిగా వీడో శాసనం చేశారు. ప్రతి వారూ అప్లై చేసుకుంటే ఎకరా కింతని అరువు ఇస్తారు. దస్తావేజుల్ని పరిశీలించి, తుఫానుగా ప్రకటించిన ఏరియాకి అరువు ఇస్తున్నారు. రైతులు తిప్పు కుంటున్నారు. అందరు రైతుల్లాగానే తానూ వెళ్ళాడు.

వంద రూపాయల కింతని లంచాల చట్టం ప్రకారమూ, శాసన సభ చేసిన చట్టం ప్రకారమూ వంద రూపాయల్ని సమర్పించుకుని రెండు వేల రూపాయల్ని తీసుకున్నాడు.

బయటికి వచ్చాడు.

తక్కువ వడ్డీ కిచ్చా రప్పు తప్పి. కానీ, వంద రూపాయలు పీర్ఫ కాకేశారు కదా రామసుబ్బయ్య మనసు మండింది! కడుపు కాలింది. కానీ, తాను చేయ గలిగింది ఏముందనుకున్నాడు.

చట్టాలు చేసే ప్రతినిధులే లంచాల చట్టాల్ని తొలగించ లేనప్పుడు, దేశ మంతా గగ్గోలు పెడుతున్నా, అందరూ లంచాలుగానే ఉన్నప్పుడు, అదేమీ దురు

అక్కడా ఇక్కడా పట్టుకుని అధికారుల్ని జైల్లో పెడుతున్నా, తక్కిన వారికి కించిత్తు భయంకూడా లేనప్పుడు తను ఏం చేయగలడు?

బయట ఆఫీసు గోడమీద ఒక బోర్డు తగిలించి ఉంది.

“దొంగలున్నారు జాగ్రత్త!”

“మీ సైకిళ్ళను భద్రపరుచుకోండి.”

రామసుబ్బయ్య చదువుకుని నవ్వుకున్నాడు. కానీ, ఆయనకో ఆలోచన వచ్చింది. జనమంతా లోపల ఉన్నారు. మెల్లిగా ఆ బోర్డు దగ్గిరికి చేరాడు.


అక్కడే దొరికిన సున్నం గడ్డ తీసుకున్నాడు.

బోర్డుకు పైన “లోపల” అనే అక్షరాల్ని చేర్చాడు. సైకిళ్ళు కొట్టేసి 'బతుకుల్ని' అని చేర్చాడు.

వెంటనే అడుగుల్ని బయటికి వేసుకుంటూ గేటు దాకా పోయి తిరిగి చూసి, “లోపల దొంగలున్నారు, జాగ్రత్త! మీ బ్రతుకుల్ని భద్రపరుచుకోండి” అంటూ చదువుకుని బజారుకు పోయాడు. ❋


మీకు మీరే రుజువు చేసుకోండి

సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు మరే యితర డిటర్జంట్ బిళ్ల లేదా బార్‌కన్నా తెలుపు




“పోల్చి చూడగలిగిన ఉతికే పరీక్ష” చేసి చూడండి.

- ఒకే రకంగా మురికి పట్టిన రెండు బట్టల్ని తీసుకోండి.
- ఒకదాన్ని ఏదైనా డిటర్జంట్ బిళ్ళతోనో లేదా బార్‌తోనో ఉతకండి.
- ఇప్పుడు మరో మురికి బట్టని సూపర్ రిన్‌తో ఉతకండి.
- ఫలితాన్ని పోల్చి చూడండి. తేడాని

మీరు ప్రత్యక్షంగా చూసేది యిది— సూపర్ రిన్ మరింత తెల్లని తెలుపు వచ్చేలాగ మీ బట్టల్ని ఉతుకుతుంది. మరే యితర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్‌కన్న మరింత తెల్లగా...కారణం, సూపర్ రిన్‌లో మిగతా వాటికన్న తెలుపు చేసే పదార్థాలు ఎక్కువగా ఉన్నాయి గనక.




మరే యితర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్‌కన్నా మరింత తెలుపు చేసే శక్తి

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-RIN.23-203 TL